
తాడ్‌బంద్ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేశ్


వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎంపీ ఈటల..


లాలాపేటలో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి


ఎస్పీరోడ్ హనుమాన్ దేవాలయంలో..


వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అంతా రామమయం..


బల్కంపేటలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ

కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం
తరించిన భక్తజనం

సనత్‌నగర్: రామ నామ జపంతో సనత్‌నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వాడవాడలా కన్నుల పండువగా జరిగాయి. దశరథ రాముడు జానకీదేవిని వివాహమాడిన ఘట్టాన్ని కనులరా వీక్షించి పులకించిపోయారు. ఉత్సవ కమిటీలు సంప్రదాయబద్ధంగా ప్రత్యేకంగా పందిళ్లు వేశారు. పానకం, వడపప్పును ప్రసాదంగా అందజేశారు. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటుచేశారు. వివిధ ఆలయాలు, కాలనీల అసోసియేషన్లు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శ్రీరామ నవమిని సంబరంగా జరుపుకున్నారు..

కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా వైష్ణవాలయాలు, హనుమాన్ దేవాలయాల్లో సీతారాముల కళ్యాణవేడుకలు వైభవంగా జరిగాయి. తాడ్‌బంద్ వీరాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన కల్యాణోత్సవానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేశ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తిరుమలగిరి జయలక్ష్మీ గార్డెన్స్ ఆవరణలో సామల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. భద్రాచలం ఆలయ పండితుల నిర్వహణలో కన్నుల పండుగగా కళ్యాణం జరిగింది.


తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్స్‌లో..


లాలాపేటలో మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు


రవీంద్రనగర్‌కాలనీలో కొలను బాల్‌రెడ్డి తదితరులు..


రసూల్‌పురాలో శోభయాత్ర..


బోయిన్‌పల్లి రామాలయంలో జక్కుల మహేశ్వర్ రెడ్డి ..


మోడల్‌కాలనీలో...


కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ తదితరులు..


సనత్‌నగ్ రెనోవా నీలిమ హాస్పటల్‌లో..


ఆర్పీరోడ్‌లో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్


బాలాంజనేయస్వామి ఆలయంలో చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్


పహాడీ హనుమాన్ దేవాలయంలో..


నార్తలాలాగూడ దాసాంజనేయ స్వామి ఆలయంలో..


సనత్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో వెల్లాల రామ్మోహన్..


తార్నాక గోకుల్ నగర్‌లో మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి


ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో ..


ఎర్రగడ్డలోని కల్పతరు అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో..


బీకేగూడ జయభారతి స్కూల్ చౌరస్తాలో..



కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో..రూపాయల్లో..) టమాటా.11 నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 35, క్యాప్సికమ్ 43, పచ్చకాకర 38, పందిరి బీర 35, క్యాబేజీ 8, క్యారెట్ 15, దొండ 28, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 55, గోకరకాయ 35, కీర 15, దోసకాయ 18, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 22, ఆలుగడ్డ 25, చామగడ్డ 38, మొరంగడ్డ 18, కందగడ్డ 60, సొరకాయ 9, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 3-4, ముల్లంగి 4-5. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బారులు తీరిన భక్తులు



సికింద్రాబాద్: సికింద్రాబాద్‌లో ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాల ముందు దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. సీతాఫల్ మండి రామేలింగేశ్వర ఆలయంలో పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తుల కోసం అలయ చైర్మన్ నోముల ప్రకాశ్‌రావు నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు. నామాలగుండులోని శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఉచిత వైద్యశిబిరం

పద్మారావునగర్: ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె. బన్సీలాల్ అధ్వర్యంలో ఆదివారం పద్మారావునగర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. నీలోఫర్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, మాజీ పోలీసు అధికారి రవికుమార్, సుప్రీంకోర్టు అడ్వకేట్ అజయ్‌కుమార్, ప్రముఖ కామిడీయెన్ మోహన్, అడ్వకేట్ భీమ్‌రావు తదితరులు మాట్లాడారు. మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం వ్యాయామం, యోగా వంటివి ఆరోగ్యానికి ఎంతో దొహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి ఉచితంగా బీఎండీ పరీక్షలు నిర్వహించారు.

రాష్ట్రంలో కాషాయజెండా ఎగరడం ఖాయం


మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

రసూల్‌పురా: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాషాయ జెండా ఎగరడం ఖాయమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటేల రాజేందర్ అన్నారు. బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం సిఖ్‌విలేజ్ చౌరస్తాలో బోర్డు నామినేటేడ్ సభ్యురాలు భానుక నర్మద ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆదివారం ఎంపీ ఈటల పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇతర పార్టీల మాదిరిగా బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుల పదవి మార్పులు ఉండవని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లిఖార్జున్, కార్పొరేటర్ కొంతం దీపిక,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఆలయం ముందు మురుగు ప్రవాహం

పండగ రోజు భక్తుల ఇబ్బంది

బౌద్ధనగర్: పండుగ వేళ ఆలయం ముందు రోడ్డుపై మురుగు ప్రవాహంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. న్యూ అశోక్ నగర్ పార్సిగుట్ట వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఏటా శ్రీరామనవమి రోజున వైభవంగా కళ్యాణం నిర్వహిస్తారు. గత నెల రోజుల నుండి వీరాంజనేయ దేవస్థానానికి 100 మీటర్ల దూరంలో నాలా పొంగిపొర్లుతోంది. దీంతో శ్రీరామనవమి రోజున కూడా మురుగుఉంటే భక్తులు ఇబ్బంది పడతారని అర్బన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ నాయకులు ఏఈకి విజ్ఞప్తి చేశానేరు.అలాగే స్థానిక కార్పొరేటర్ కంది శైలజకు కూడా తెలిపామన్నారు. అయినప్పటికీ ఎవ్వరూ కూడా పట్టించుకోకపోవడంతో ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

కంటోన్మెంట్: 'మానవ సేవే మాధవ సేవ' అనే లక్ష్యంతో తమ ఫౌండేషన సేవా కార్యక్రమాలు చేపడుతోందని ఆగాపే ఫౌండేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఆగాపే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పికెట్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ..చలివేంద్రాన్ని స్థానికులు ఉపయోగించుకోవాలని కోరారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

బౌద్ధనగర్: వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. వారాసిగూడ ఎల్ఎన్ నగర్‌లోని పోచమ్మ దేవాలయం సమీపంలోని ఓ ఇంట్లో సెల్వ రాజ్(55) అద్దెకు ఉంటున్నాడు. ఈ నెల 5న సెల్వరాజ్ బయ టకు రాకపోవడంతో ఇంటి యజమాని రాజేష్ తలుపు తట్టాడు. ఎంత సేపటికీ తలుపు తీయకపోవడంతో బద్దలుగొట్టి లోపలికి వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

సికింద్రాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ పై గుర్తు తెలియని వృద్ధుడు ఆదివారం మృతి చెందాడు. జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన మేరకు.. రైల్వేస్టేషన్ 1వ నెంబరు ప్లాట్ ఫామ్ పై ఒక వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది అతను వ్యక్తి మృతి చెందినట్టు గుర్తించారు. మృతుడి వివరాలు పోలీసులకు లభించలేదు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


బన్సీలాల్‌పేట్‌లో..


సనత్‌నగర్‌లో..

సనత్‌నగర్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆదివారం సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పలుచోట్ల వేడుకల్లో పాల్గొన్నారు. కార్యకర్తల ఉత్సాహం మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. సనత్‌నగర్‌లో బీజేపీ సీనియర్ నేత వెల్లాల రామ్మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో పార్టీ జెండాను డివిజన్ అధ్యక్షులు మహేష్ రామంచ ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు ఎస్. రాజు, వై. సురేష్, కె. క్రిష్ణ, వై. శ్రీనివాస్ ముదిరాజ్, కళ్యాణ్, రఘురాం పాల్గొన్నారు.

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు పి. సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వారాసిగూడ, పార్సిగుట్ట, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈవీ నరేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి పాల్గొన్నారు.



